క్లుప్తంగా

చలివేంద్రం ఏర్పాటు

చెన్నారావుపేట: ఎండ తీవ్రతను గుర్తించి బాటసారుల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాల ఏర్పాటు చేసినట్లు కార్యదర్శి శ్యామ్‌ప్రసాద్ అన్నారు. మండలంలోని లింగగిరిలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో జీపీ ఎదురుగా ఉన్న చలివేంద్రాన్ని ఆయన బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాదారపు భాస్కర్, గ్రామ పెద్దలు పర్కాల రాజయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నతులుగా ఎదగాలి



నెక్కొండ : విద్యార్థులు లక్ష్యంతో చదివి ఉన్నతులుగా ఎదగాలని ఎస్సై మహేందర్ అన్నారు. మండలంలోని రెడ్లవాడలో గల రూరల్ డెవలప్‌మెట్ ఫౌండేషన్ (ఆర్డీఎఫ్) హైస్కూల్‌లో బుధవారం పాఠశాల 18వ వార్షికోత్సవానికి ఎస్సై ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన జ్యోతిప్రజ్వలన చేసి మాట్లాడారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యనందిస్తున్న ఆర్డీఎఫ్ పాఠశాల యాజమాన్యంను అభినందించారు. విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపాల్ చేరాలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'ఉపాధి' కూలీకి పాముకాటు

సంగెం: మండలంలోని బీకోజీనాయక్ తండాలో ఉపాధిహామీ పనులు చేస్తుండగా బానోత్ బిచ్చా పాముకాటుకు గురయ్యాడు. బుధవారం తోటి కూలీలతో కలిసి ఫీడర్ చానల్ పనుల్లో ముళ్లపొదలు తొలగిస్తున్న క్రమంలో బిచ్చా పాముకాటుకు గురయ్యాడు. విషయం అధికారులకు తెలపడంతో వెంటనే సంగెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స చేయించారు. బిచ్చా పరిస్థితి నిలకడగా ఉన్నట్లు జేఈ గణేష్ తెలిపారు.

పీహెచ్‌డీ ప్రదానం



నర్సంపేట రూరల్ : మండలంలోని లక్నెపల్లి శివారులోని బాలాజీ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఈసీఈ విభాగంలో సీనియర్ ఆచార్యులు పడకంటి కిరణ్ కుమార్ కోనేరు లక్ష్మయ్య (కేఎల్) యూనివర్సిటీలో వీఎల్ఎస్ఐలో పీహెచ్‌డీ పరిశోధనా గ్రంథం డాక్టర్ భూక్య బాలాజీ పర్యవేక్షణలో పూర్తి చేశారు. ఈ సందర్భంగా బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్‌రెడ్డి కిరణ్ కుమార్‌ను అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హరిహరన్, కళాశాల సెక్రటరీ డాక్టర్ జి.రాజేశ్వర్‌రెడ్డి, డీన్ అకాడమిక్స్ డాక్టర్ వి.నారాయణ, ఏఓ సురేష్, ఈసీఈ విభాగం అధిపతి డాక్టర్ ఆర్ మోహన్ దాస్, వివిధ విభాగాధితులు పాల్గొన్నారు.

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా



పర్వతగిరి: కార్యకర్తలు అధైర్యపడొద్దని వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మండలంలోని సోమారం గ్రామంలో దయాకర్‌రావును బుధవారం పర్వతగిరి పీఏసీఎస్ చైర్మన్ మనోజ్‌గౌడ్‌తో పాటు పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బూర శ్యామ్ గౌడ్, జంగిలి యాకయ్య, వడ్లకొండ ఎల్లగౌడ్, ఎస్‌కె.ఖలీల్, రాపాక శేఖర్, కొలిపాక మధు, తదితరులు పాల్గొన్నారు.

గుండబ్రహ్మయ్య దేవాలయ ట్రస్ట్ చైర్మన్‌గా యాదగిరి



సంగెం: మండలంలోని గవిచర్లలోని గుండబ్రహ్మయ్య దేవాలయ ట్రస్ట్ చైర్మన్‌గా కొంతం యాదగిరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం గ్రామంలోని అన్ని కులాల పెద్ద మనుషులు సమావేశం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా గుండబ్రహ్మయ్య చరిత్రను వివరించి దేవాలయ అభివృద్ధి కోసం రాష్ట్ర దేవాదయశాఖ నుంచి రూ.48 లక్షలు మంజూరుకు సంఘటితంగా కృషి చేయాలని తీర్మానించుకున్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గూడ సుదర్శన్‌రెడ్డి, ఎంపీటీసీ గూడ సంపత్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు దొనికెల రమ శ్రీనివాస్, బాషిపాక యాకూబ్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

కడియంను మాదిగలకు దూరం చేసే కుట్ర

ఏ ఎండకు ఆ గొడుగు పట్టే వ్యక్తి మంద కృష్ణ మాదిగ
- 'దొమ్మాటి'కి సముచిత స్థానం కల్పించేందుకు కృషి
- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రేవూరి

గీసుకొండ: 'మంద కృష్ణ ..సెంటిమెంట్‌ను రోల్ చేసి కడియం శ్రీహరిని మాదిగలకు దూరం చేయాలని రెచ్చగొట్టే విధంగా రాజకీయ కుట్రతో వ్యవహరిస్తున్నారు.. ఏ ఎండకు ఆ గొడుగు పట్టే రకం ఆయన' అని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం హనుమకొండలోని తన నివాసంలో పరకాల నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పలు ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. కడియం శ్రీహరిని మాదిగలకు వ్యతిరేకం అని మాట్లాడుతున్న మంద కృష్ణ ఆనాటి టీడీపీ ప్రభుత్వ హయాంలో మంత్రిగా ఉన్న కడియం శ్రీహరి వద్దకు వెళ్లి ఏబీసీడీ వర్గీకరణ కోసం ప్రాధేయపడ్డారన్నారు. దీంతో కడియం అప్పటి సీఎం చంద్రబాబును ఒప్పించి, అసెంబ్లీలో తీర్మానం చేయించిన విషయాన్ని మంద కృష్ణ మరచిపోయినా, మాదిగ సమాజం మరచిపోదన్నారు. బీజేపీ ముసుగు వేసుకుని మాట్లాడుతున్న మంద కృష్ణ తీరును సమాజం గమనిస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీకి విధేయుడిగా ఉన్న దొమ్మాటి సాంబయ్యకు ఎంపీ టికెట్ ఇవ్వాలని కోరుకున్నా అది రాజకీయంగా నెలకొన్న పరిస్థితుల కారణంగా కుదరలేదని, అయినా ఆయనకు రానున్న రోజుల్లో సముచిత స్థానం కల్పించడానికి కృషి చేస్తామన్నారు. ఎంపీ అభ్యర్థిగా కడియం కావ్య గెలుపు కోసం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్‌ను బొందపెట్టి.. బీజేపీని గెలువకుండా చేయాలని అన్నారు.

మా 'త్రయం' అభివృద్ధికి బాటలు వేసింది

గతంలో టీడీపీ పాలనలో కడియం, ఎర్రబెల్లి, తాను ముగ్గురం ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధికి కృషి చేశామని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. సాగు,తాగునీటితో పలు మౌళిక సదుపాయాల కల్పనకు బాటలు వేశామన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే భిక్షపతి, ఎంపీపీలు సౌజన్య, స్వర్ణలత, రాష్ట్ర నాయకులు ప్రొఫెసర్ దయాకర్, గీసుకొండ మండల అధికార ప్రతినిధి కొమురారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడుశ్రీనివాస్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

మండలంలోని అనంతారం, హర్యాతండా, నగరంలోని 16వ డివిజన్ కీర్తినగర్‌కు చెందిన పలువురు బుధవారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. హర్యా తండాకు చెందిన మాజీ జెడ్పీటీసీ ఆంగోతు కవిత, బీఎస్పీ మహిళా కన్వీనర్ పోతునూరి మౌనికతో పాటు మండలం నుంచి సుమారు 100 మంది ఎమ్మెల్యే సమక్షంలో చేరినట్లు ఆ పార్టీ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ బీమగాని సౌజన్య, పరకాల నియోజకవర్గ అధికార ప్రతినిధి చాడ కొమురారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మనపెల్లి శ్రీనివాస్, ఎస్సీ సెల్ నాయకులు దుపాకి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న రాణాప్రతాప్‌రెడ్డి

నర్సంపేట : పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ శ్రేణులు బీజేపీ గెలుపు కోసం కృషి చేయాలని బీజేపీ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ గోగుల రాణాప్రతాప్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని సిటిజన్ క్లబ్ హాల్‌లో నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నర్సింహరాములు అధ్యక్షతన మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ సన్నాహక సమావేశం బుధవారం నిర్వహించారు. సమావేశానికి మాజీ రాజ్యసభ సభ్యుడు గరికపాటి మోహన్‌రావు, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మార్తినేని ధర్మారావు, మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి అజ్మీరా సీతారాంనాయక్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్, ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షుడు ఎడ్ల అశోక్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీజేపీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ముఖ్య అతిథులు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాణాప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ బీజేపీ అధికారం చేపట్టిన రోజు నుంచి నేటి వరకు కేంద్ర ప్రభుత్వం నుంచి అనేక సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిపొందిన లబ్ధిదారులను ప్రత్యక్షంగా ప్రతికార్యకర్త వారిని కలిసి మరోసారి మోదీని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో పార్లమెంట్ కో–కన్వీనర్ కట్ల రాంచందర్‌రెడ్డి, అసెంబ్లీ ప్రభారీ చందుపట్ల సత్యపాల్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కంభంపాటి పుల్లారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, నర్సంపేట పట్టణ కౌన్సిలర్లు, జిల్లా ఐటీ, సోషల్ మీడియా కన్వీనర్ నోముల రతన్, యువ మోర్చా అధ్యక్షుడు ఎర్రొగల్ల భరత్‌వీర్, జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, ఇన్‌చార్జిలు, శక్తికేంద్ర ఇన్‌చార్జ్‌లు, బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలి



సమావేశంలో మాట్లాడుతున్న సూడి కృష్ణారెడ్డి

నర్సంపేట: పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని చిత్తుగా ఓడించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని కాకతీయనగర్‌లో పేదలు ఇళ్లు నిర్మించుకుని మూడేళ్లు పూర్తి చేసుకుని నాలుగో వసంతంలోకి అడుగిడుతున్న సందర్భంగా వార్షికోత్సవ సభ సీపీఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ అధ్యక్షతన మంగళవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు పూర్తవుతున్నప్పటికీ అట్టడుగుల ఉన్నటువంటి వ్యవసాయ కార్మికులు, దళితులు, పేదలు, కార్మికులు, నిరుద్యోగం, విద్య, వైద్యం లాంటి అనేక సమస్యలను విస్మరించారన్నారు. రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువస్తూ రైతులను నష్టం చేసే విధంగా ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. ప్రజలకు భంగం వాటిల్లే నిర్ణయాలను తీసుకునే బీజేపీని ఓడించాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఈసంపెల్లి బాబు, కోరబోయిన కుమారస్వామి, ములుగు జిల్లా సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బీరెడ్డి సాంబశివ, సీపీఎం పట్టణ నాయకులు కందికొండ రాజు, మండల అశోక్, జగన్నాథం, కార్తీక్, కలకోట అనిల్, ఎండి.ఫరీదా, విజయ, స్వప్న, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

మాణిక్యరావు సేవలు భేష్



మాణిక్యరావుకు ప్రశంసపత్రం అందజేస్తున్న డాక్టర్ నరసింహస్వామి

వర్ధన్నపేట : మండలంలోని బండౌతపురం గ్రామానికి చెందిన స్వచ్ఛంద సేవా కార్యకర్త బంకా మాణిక్యరావు సేవలు బేషుగ్గా ఉన్నాయని సీహెచ్‌సీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి.నర్సింహస్వామి ప్రశంసించారు. బుధవారం స్థానిక సీహెచ్‌సీలో నర్సింహస్వామి, ఇతర వైద్యులు సిబ్బందితో కలిసి మాణిక్యరావుకు శాలువా కప్పి రూ.1116 నగదు పురస్కారంతో పాటు ప్రశంసపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నరసింహస్వామి మాట్లాడుతూ కోవిడ్ సమయంలో 2020 నుంచి 2024 వరకు మండలంలోని 18 గ్రామాల్లో పర్యటించి కరోనా వైరస్ వ్యాప్తి తదితర అంశాలపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఇలాంటి వారికి ప్రభుత్వం కూడా తోడ్పాటు అందిస్తే సేవలు ప్రజలకు అందుబాటులోకి వస్తాయని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ఫ్లారెన్స్, జోత్స్న, పద్మ, అన్నపూర్ణ, శ్రీనివాస్, నాగార్జున పాల్గొన్నారు.

వడ్డెరులను ఎస్టీ జాబితాలో చేర్చాలి



నర్సంపేట: వడ్డెరులను ఎస్టీ జాబితాలో చేర్చాలని, వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్‌ను తెలంగాణ వడ్డెర సంఘం నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన చైర్మన్ న్యాయమైన డిమాండ్లను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. చైర్మన్‌ను కలిసిన వారిలో వడ్డెర సంఘం నాయకులు, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు ఓర్సు తిరుపతి, రాష్ట్ర యువ అధ్యక్షుడు దరంగుల బాలరాజు, ఓబీసీ జిల్లా వైస్‌చైర్మన్ మురళి, ఓబీసీ సోషల్ మీడియా తెలంగాణ రాష్ట్ర కో ఆర్డినేటర్ ముత్తయ్య ఉన్నారు.

పశువులకు టీకాలు వేయించాలి

పర్వతగిరి: పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా టీకాలు వేయించాలని పశువైద్యాధికారి డాక్టర్ నరేష్ అన్నారు. మండలంలోని దౌలత్‌నగర్‌లో బుధవారం పశువైద్యశిబిరాన్ని జిల్లా కో ఆప్షన్ సభ్యుడు మహ్మద్ సర్వర్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం వంద పశువులకు టీకాలు వేశారు. కార్యక్రమంలో కొమురయ్య, వెంకటేశ్వర్లు, శ్రీశైలం, కుమార్, దేవేందర్, పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



చెన్నారావుపేట : ఐలయ్య కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే మాధవరెడ్డి



పర్వతగిరి: బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే నాగరాజు

చెన్నారావుపేట: మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన బట్టమేకల ఐలయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి బుధవారం మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్లు సిద్దన రమేష్, తప్పెట రమేష్, యూత్ మండల అధ్యక్షుడు బండి హరీష్, గ్రామశాఖ అధ్యక్షుడు బొమ్మెర సతీష్, గుగులోతు బాలు, రాంచంద్రు, రాజు, తదితరులు ఉన్నారు.

పర్వతగిరి: మండలంలోని దేవీలాల్‌తండాలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ అమ్మమ్మ గుగులోతు లక్ష్మి అనారోగ్యంతో మృతి చెందింది. మృతురాలి కుమారులు బాలు నాయక్, రాములునాయక్, చందునాయక్, వీరన్న నాయక్‌లను బుధవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు భాస్కర్‌నాయక్, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఖానాపురం : పరామర్శిస్తున్న ఎంపీపీ ప్రకాశ్‌రావు

ఖానాపురం: మండలంలోని మనుబోతులగడ్డలో బాధిత కుటుంబాలను బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. గ్రామానికి చెందిన సోమక్క, గంగీలమ్మలు అనారోగ్యంతో మృతి చెందగా ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, మాజీ సర్పంచ్ సోమయ్య, సొసైటీ డైరెక్టర్ ఆబోతు అశోక్‌యాదవ్ పరామర్శించారు. పరామర్శించిన వారిలో బోడ పూలునాయక్, బాలునాయక్, తదితరులు ఉన్నారు.

ప్రపంచశాంతికి ఖురాన్ బోధనలు దోహదం



ఇఫ్తార్‌లో పాల్గొన్న శ్రీనివాస్‌రెడ్డి

రాయపర్తి: ప్రపంచశాంతికి ఖురాన్ బోధనలు దోహదపడ్డాయని హిందూ ముస్లింలు సోదరభావంతో కలిసిమెలిసి ఉండాలని ఎస్ఆర్ఆర్ అధినేత పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలకేంద్రంలోని నూర్ ఏ మజీద్‌లో శ్రీనివాస్‌రెడ్డి ముస్లింలకు ఇఫ్తార్‌విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మజీద్‌కు రూ.50వేల విలువ చేసే రెండు ఎయిర్ కూలర్లు, ఒక ఫ్రీజర్‌ను వారికి బహూకరించారు. కార్యక్రమంలో మజీద్ సదర్ సాహెబ్ మహమ్మద్ హుస్సేన్, ఇమాంసాహెబ్, మహమ్మద్ ఇర్ఫాన్ అలం, యూసుఫ్, యాకూబ్, ఎండీ అక్బర్, మోహినొద్దీన్, రత్నాకర్‌రెడ్డి, యాకూబ్‌రెడ్డి, బాబు, యాకూబ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో సంబురాలు



సత్యంను సత్కరిస్తున్న దిలీప్, కాంగ్రెస్ నాయకులు

వర్ధన్నపేట: కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా ఎద్దు సత్యంకు అవకాశం ఇవ్వడంతో పట్టణ కేంద్రంలో సంబురాలు జరుపుకుంటున్నట్లు నల్లబెల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు తాటికాయల దిలీప్ తెలిపారు. బుధవారం పట్టణ కేంద్రంలో దిలీప్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు సత్యంను కలిసి శాలువా కప్పి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోశాల వెంకన్న, ఎస్సీ విభాగం నాయకులు మల్లెపాక సమ్మన్న, జక్కి గోపాల్, మల్యాల దేవేందర్, బిర్ర చంద్రయ్య, సురేష్, ప్రశాంత్, ప్రభాకర్, యాకయ్య, యాదగిరి, అమృతరావు, నాగరాజు, బాబు పాల్గొన్నారు.

కళాశాలలో సామ్యూల్ సంతాప సభ



నర్సంపేట: మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ నవీన్

నర్సంపేట: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఏ ఫస్టియర్ విద్యార్థి ఇమ్మడి సామ్యూల్ గత ఆదివారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ సందర్భంగా సామ్యూల్ జ్ఞాపకార్థంగా కళాశాలలో బుధవారం సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లం నవీన్ మాట్లాడుతూ సామ్యూల్ కుటుంబ సభ్యులకు ఈ కష్టకాలం నుంచి ఎదగడానికి భగవంతుడు శక్తి, ధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు. కళాశాల సిబ్బంది, విద్యార్థులు మౌనం పాటించారు.

నర్సింగాపురంలో నర్సయ్య సంతాప సభ

నర్సంపేట రూరల్ : మండలంలోని ఇటుకాలపల్లి గ్రామ శివారులోని నర్సింగాపురం గ్రామానికి చెందిన కామ్రేడ్ గంగుల నర్సయ్య ఇటీవల మృతిచెందాడు. గ్రామంలో నర్సయ్య సంస్మరణ సభ నిర్వహించగా ముఖ్యఅతిథిగా సీపీఐ ఎంఎల్ జిల్లా నాయకుడు ఈర్ల పైడి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



రాయపర్తి : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్

సంగెం : ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ కాసర్ల రవీందర్ అన్నారు. బుధవారం మండలంలోని గవిచర్లలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రభుత్వం వరి ధాన్యంకు ఏ గ్రేడ్‌కు రూ 2,203లు, సి గ్రేడ్‌కు రూ 2,183లు మద్దతు ధర అందిస్తుందన్నారు. రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి ధాన్యం తీసుకుని రావాలన్నారు. దళారులను ఆశ్రయించి నష్టపోకుండా కొనుగోలు కేంద్రాలోనే వరి ధాన్యం విక్రయించి మద్దతు ధరను పొందాలన్నారు. కార్యక్రమంలో ఏఈఓ సాగర్, డీపీఎం సుజాత, ఏపీఎం కిషన్, మహిళ సంఘం అధ్యక్షురాలు రాధిక, రజియా, అంబిక, తదితరులు పాల్గొన్నారు.

దుగ్గొండి: మండలంలోని లక్ష్మీపురం, ముద్దునూరు గ్రామాల్లో యాసంగి వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏపీఎం రాజుకుమార్ బుధవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు పని చేస్తాయన్నారు. కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు అన్నారపు లలిత, సీసీలు బాబు, సంధ్యారాణి, వీఓ అధ్యక్షులు రాణి, రమ, తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట: రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎం ఈశ్వర్ అన్నారు. మండలంలోని కోనాపురంలో బుధవారం మహిళా సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు, వీఓఏ అధ్యక్షురాలు ఎర్ర మమత, సెంటర్ ఇన్‌చార్జ్ మండల రమేష్, స్పెషల్ ఆఫీసర్ రజిత, పాల్గొన్నారు.

రాయపర్తి: దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం కల్పించే మద్దతు ధరను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ శ్రీనివాస్ కోరారు. బుధవారం రాయపర్తి, సన్నూరు, బాల్ నాయక్‌తండా తదితర గ్రామాల్లో కొనుగోలుకేంద్రాలను ఏఓ వీరభద్రం, ఏపీఎం కిరణ్‌కుమార్‌తో కలిసి ప్రారంభించారు. ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, ఏపీఎం కిరణ్‌కుమార్, సీసీలు, పాల్గొన్నారు.

ప్రగతిశీల వామపక్షాలను బలపర్చాలి

నర్సంపేట : పార్లమెంట్ ఎన్నికల్లో బహుజన లెఫ్ట్ ఫ్రంట్, ఎంసీపీఐ(యూ) బలపర్చిన దళిత బహుజన ప్రగతిశీల వామపక్ష శక్తులను బలపరిచి గెలిపించాలని ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపునిచ్చారు. ఎంసీపీఐ (యూ) జిల్లా కార్యదర్శి వర్గ సమావేశం పట్టణంలోని ఓంకార్ భవన్‌లో బుధవారం కుసుంబ బాబురావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వామపక్షాలు బలంగా ఉంటేనే పంటలకు గిట్టుబాటు ధర, అందరికీ విద్య, ఉద్యోగాలు అందుబాటులో ఉండేవన్నారు. పరిస్థితుల్లో మతోన్మాద బీజేపీ ఓడితే ఈ దేశంలో నిరుద్యోగ సమస్య పరిష్కారం అవుతుందన్నారు. పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు గోనె కుమారస్వామి, జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగెల్లి కొమురయ్య, కన్నం వెంకన్న, వంగల రాగసుధ, కనకం సంధ్య, కన్నం వెంకన్న పాల్గొన్నారు.

కేంద్రంలో మూడోసారి బీజేపీ సర్కారే..



ధర్మారంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో మాట్లాడుతున్న అరూరి రమేశ్

గీసుకొండ : కేంద్రంలో మూడోసారి బీజేపీ సర్కారు రానుందని పార్టీ వరంగల్ ఎంపీ అభ్యర్థి అరూరి రమేశ్ అన్నారు. గ్రేటర్ 16వ డివిజన్ ధర్మారంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో పరకాల నియోజకవర్గ పరిధిలో దామెర, ఆత్మకూరు మండలాల బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అవినీతి, కుంభకోణాల పార్టీగా కాంగ్రెస్‌కు పేరుందని ఎద్దేవా చేశారు. పరకాల పోరా టాల ఖిల్లా అని, ఆనాడు రజా కార్లను తరిమికొట్టిన తరహాలోనే కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని కోరారు. పార్లమెంట్ ప్రభారి మురళీధర్‌గౌడ్, బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు రావు పద్మ, కాశీ ప్రసాదరావు, కుమారస్వామి, సత్యనారాయణ, గురు ప్రసాద్, రాజవీరు, జితేందర్‌రెడ్డి, శ్రీనివాస్, ప్రసాద్, పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసుకోవాలి



ధర్మరావుపేటలో పాఠశాలను పరిశీలిస్తున్న డీపీఎం సరిత

ఖానాపురం: ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసుకోవాలని డీపీఎం సరిత అన్నారు. మండలంలోని మంగళవారిపేట, రాగంపేట, ధర్మరావుపేటతో పాటు పలు గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను బుధవా రం పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో అత్యవసరంగా అభివృద్ధి పనుల వివరాలు సేకరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పాఠశాలలను అభివృద్ధి చేసుకోవడంలో వీఓ సంఘాలు, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ల బాధ్యత కీలకమైందన్నారు. విద్యార్థుల సంఖ్యను సైతం పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమాల్లో హెచ్‌ఎంలు బీరయ్య, భిక్షపతి, ఏపీఎం సుధాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..



నెక్కొండ: మండలంలోని పనికర ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం స్వయంపాలన దినోత్సవం జరిగింది. హెడ్‌మాస్టర్‌గా రాచర్ల రాము, ఎంఈఓగా బండారు స్వాతి, ఉపాధ్యాయులుగా మేఘన, అయేషా, పావని, రుషి, హ్యాపి వ్యవహరించారు. హెచ్‌ఎం సత్యనారాయణ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలతో ఉపాధ్యాయులపై విద్యార్థులకు మరింత గౌరవం పెంపొందుతున్నారు.